
నేను సర్కారువారి లోకల్‌ఫండ్ ఆఫీసులో చేరి అప్పటికి సుమారు ఆరు మాసాలైంది. నేను పనిచేస్తూన్న ఆరు మాసాలలో నన్ను గుర్తెరిగిన వ్యక్తులు బహుస్వల్పం. నా పేరు పుచ్చా పుల్లయ్య బికామ్., యలెల్.బీ. అని కూడా చాలామందికి తెలియదు.



కారం కారం కథ. ప్రభ

కాని ఆరోజు ఆశ్చర్యకరమైన విషయ మేమంటే మా డైరెక్టరుగారి డఫేదారు నా పేరును పిలుస్తూ మా కక్ష్యకు రావడం. అందరూ ఆశ్చర్యంగా చూస్తూ ఈ పిచ్చి పుల్లయ్య ఎవరా అని గమనిస్తూ వుండినారు.



మా శెక్షను హెడ్డు, బహుశా సంతానంగారు అనుకొంటా, .నన్ను హెచ్చరించి డైరెక్టరుగాంరు పిలుస్తున్నారోయ్ వెళ్లు, జాగ్రత్తగా సమాధానాలు చెప్పు అని హెచ్చరించారు. చెప్పొద్దూ, నాకుమాత్రం కొంచెం గర్వంతోపాటు, ఒళ్లుగగుర్పొడిచింది. నన్ను ఆరునెలల తరువాత నా ఉనికి గ్రహింతకి డైరెక్టరుగార్కి మనస్సులో కృతజ్ఞత చెప్పుకొంటూ డఫేదారు వెంట డైరెక్టరుగారి రూముకి వెళ్లినాను.

డైరెక్టరుగారు స్ఫురద్రూపి. ఆయన తెల్లవెంట్రుకలు పండిన మీసం చూస్తూనే ఆయనొక మిలటరీ అధికారిగా నాకు తోచింది. అయితే, ఆయన బుల్లిమీసాల వెనక చిరునవ్వు, బట్టతల అలాగే నిక్కబొడుచుకొన్న బక్కపలచని వెంట్రుకలు, నన్ను చూస్తూనే రావోయ్ పుల్లయ్యా! అనే సంబోధన నన్ను చకితుడ్ని చేశాయి. ఆ సందర్భం చూస్తే నన్ను తిట్టడానికి గాక, పొగడటానికి ఏమో అనే సందేహం కల్గింది. శిరస్సువంచి, చేతులు జోడించి, బహుశా తిరుపతి క్యూలో చాలాకాలం తరువాత శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం అయినట్లు భావించి నమస్కరించి నాను. ఆయన కూడా నన్ను చాలా ఆదరంగా పిలిచి, కూర్చోమన్నారు. బహుశా ఆయన చాలా అలసివున్నట్లు వున్నది. చేతిలో ఫైలు తెరిచి అలాగే వుంది. ఆయన ముఖవైఖరి పట్టి చూస్తే నాకేదో మంచి సలహా ఇచ్చేటట్లు వున్నారు. అదికాక నేను చేరిన ఈ ఆరునెలలు నన్ను ఎవ్వరూ పట్టించుకోలేదు.

నన్ను చూస్తోనే ప్రసన్నవదనంతో కూర్చో అని ఆజ్ఞాపించారు. నేను భయపడుతూనే ఎదురుగా కుర్చీలో కూర్చున్నాను.

వి. శ్రీరామచంద్రమూర్తి

# బ్లాక్ ప్రతిష్ఠ



తన ఎదురుగా ఇంకో ఫైలు చూస్తూ, "నీవు వెంటనే అరకుబ్లాకు ఇన్‌స్పెక్షను వెళ్లాలి. అక్కడ ఆ బ్లాకు తాలూకు లెక్కలు చూసి నీ రిపోర్టు వెంటనే పంపించు" అని ఆజ్ఞాపించాడు. నీవు ఆడిట్ శెక్షనులో ఇంతకు ముందు వున్న ఆ బ్లాకు రిపోర్టులు చదువుకో" అని హెచ్చరించారు. "రేపే వెళ్ళాలి. చాలా కంప్లయింట్లు వున్నాయి" అని మరొకసారి జ్ఞాపకం చేసినాడు.

నేను ఆడిట్ శెక్షనులో అరకు వ్యాలీ బ్లాకు ఇంతకు ముందు రిపోర్టులు తీసుకొని ఇంటికి వెళ్ళి మా శ్రీమతితో చెప్పగానే, అదేదో పెద్ద వరంగా తలచి తన "పిన్నతల్లిని చూడాలి" చాలా కాలమైందని బయలుదేరింది. నేను విశాఖ ఎక్స్‌ప్రెస్సు ట్రెయిన్‌లో బయలుదేరాను నా శ్రీమతితో కూడా.

మరునాడు ఉదయమే బ్లాకు ఆఫీసుకెళ్ళి అక్కడ వుండే ఒక వ్యక్తిని కలసి నేను ఫలానా అని పరిచయం చేసుకొన్నాను. బహుశా అతడు ఆ ఆఫీస్సు వాచ్‌మన్ అనుకొంటాను. అతడే నన్ను సాదరంగా ఆహ్వానించి నేరుగా బి.డి.ఓ.గారి గదిలోకి తీసుకొని వెళ్ళినాడు. ఆఫీసు మాత్రం చాలా విశాలంగా వెలుతురుగా వుంది. అయితే ఏమాత్రం శుభ్రతకు నోచుకోలేదు. బల్లలనిండా కాయితాలు వుంచిన ఫైళ్లు, తాగిన కాఫీగ్లాసులు, విసిరివేసిన బీడీపీకలు, అక్కడ వుండే మామూలు ప్రకృతి పరిశుభ్రతను వెక్కిరిస్తూ విలయతాండవం చేస్తున్నాయి. ఆ వ్యక్తికి నన్ను నేను పరిచయం చేసుకొంటూండగానే రెండు కళ్లు పెద్దవిగా చేసుకొని, కొండంత ఆశ్చర్యంతో "తమరు రాక పెశినెంటుగారికి ముందుగా తెలియచేస్తే, ఇంత దూరా బారప్రయాణం లేకుండానే అన్ని పనులు విశాపట్నాన్ని .జరిగిపోయుండేవి.

"మరి బీడీఓగారు ఆరి బామ్మర్ది కూతురు సమర్తకని, బొమ్మడాల గామం వెళ్ళినారు. రానాక ఒక వారం బడుద్ది" అని చావుకబురు చల్లగా చెప్పినాడు. మరి లిక్కంటుగోరు నాల్రోజునాడు ఆలి అబ్బాయి ఇంజనీరుంగు పరీక్షకు పట్నం వెళ్లినారు. ఈయాళో మాపునో రాగల్రు. జూనియరు గుమాస్తాగోరు కొత్తగా పెండ్లండి. ఇంకా ఇల్లు సర్దుంటారు నాన బేగెళ్లి లగేట్టుకొస్తా" అని ఆ ఆఫీసు అరణ్యంలో వదిలి పరుగులాంటి నడకతో వెళ్ళినాడు.

ఉన్నపళంగా గుమాస్తా నన్ను చూస్తూనే సమస్కరించి వినయంగా నా గురించి, నారాక గురించి తెలుసుకొన్నాడు. అకౌంటు పుస్తకాలు ఇమ్మన్నాను, ఇక టైము వేస్టుచేసి లాభంలేదని.

అకౌంటు పుస్తకం తెరుస్తూనే క్యాషు బ్యాలన్సు అడిగారు. అయితే తెలివైన కుర్రాడు వెంటనే నా దృష్టికి అకౌంటు పుస్తకం క్యాషుబుక్కు సుమారుగా మూడు నెలలనుంచి వ్రాయలేదని, క్యాషు ప్రెసంటుగాని ఇంట్లో వుంటుందని చావుకబురు చల్లగా చెప్పినాడు. పోనీ పాతవోచర్లు ఇమ్మన్నాను. రికార్డు తాళం బీడీవోగారి దగ్గర వుందన్నాడు.

అయితేవారు, ప్రెసిడెంటుగారు ఊరికి రావడానికి నాలుగైదురోజుల పడుతుందన్నాడు. నేను మాత్రం అప్పటివరకు వ్రాసిన ఎకౌంటు పుస్తకం తెరిచి పద్దులు తిరిగేస్తున్నాను. పుస్తకం రాసినంతవరకు నాకు అవగాహన అయిందేమిటంటే చాలా తుడుపులు దిద్దులు పెన్సిల్‌తో "ప్రెసిడెంటుగారి" అనే పద్దుల మిగతా ఖర్చుల- జీతాలు, బత్తాలు, జీపుఖర్చు పెట్రోలు, జీపులాగు పుస్తకం తెరిస్తే ఆ పుస్తకం వదిలి కొన్ని సంవత్సరాలు అయినట్లు తెలిసింది. అయితే రిపేరు ఖర్చులు, పెట్రోలు ఖర్చులు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఆ ఖర్చులలో ప్రెసిడెంటు గారి పదవీబాధ్యతలకు, సన్మానానికి విందులకు ఖర్చు సుమారు 50 నుంచి 60 వేలదాకా వుంది. అందులో నన్నాకర్షించిన మరొక అంశం ప్రెసిడెంటుగారి పందిరి ఖర్చు, పెట్రోమాక్సు ఖర్చు. ఇవి వివరం అడిగితే, వాచ్‌మేన్ "ఆలి అమ్మాయి సంమర్త" ఖర్చు అయివుంటుందని ఇదేదో మామూలు ఖర్చు అని తేల్చాడు.


మరొకసారి పుస్తకం చూస్తే, ప్రతినెలా ఒక్కపద్దు నన్ను వెక్కిరిస్తూ- "పులికి పులిహోర" రూ 6575/49 నుంచి సుమారు రూ. 13789.61 పైసావరకు కనిపించింది. కొత్త గుమాస్తా ఆ ఖర్చు వివరాలు తనకు తెలియదని బీడీఓ లేక ప్రెసిడెంటుగార్ని వివరాలు అడగమన్నాడు. ఇంతలో అక్కడికి క్రొత్త గుమాస్తాకంటె కొంచెం వయస్సు లో పెద్దవాడు పైజామ, కళ్ళీలాల్చీ చేతిలో సిగరెట్టు బంగారు కళ్లజోడుతో ప్రత్యక్షమైనాడు. నేను దూరంనుంచి చూసి బహుశా అతడు ఏదో ఒక రాజకీయ నాయకుడై వుంటాడని అనుకొన్నాను. అతడు వైస్‌ప్రెసిడెంటుగారి బావమరిది కొడుకని, పట్నంలో ఎస్‌ఎస్‌ఎల్‌సి ఫెయిలు కావడంతో సమితిలో బంట్రోతుగా చేరి ఇప్పుడు రికార్డు అసిస్టెంటు అని చెప్పి, తన చేతిలో వున్న సిగరెట్టు పెట్టిలో నుంచి ఒక సిగరెట్టు అగ్గిపెట్టి నాకు చూపించి కాల్చుమన్నాడు. నాకు అలవాటు లేదన్న వార్త అతడి దృష్టిలో నేను ఒక చవటని తేల్చి చెప్పకుండానే తెలిసింది.

అతడితో మాటామంతీ అయింది. కడుపులో ఎలుక లు పరుగెడుతున్నాయి. అయితే వాచ్‌మన్ అల్లుడుగారి స్కూటరుమీద పెట్టుకొని వస్తున్న క్యారియరు నాకు ఊరట కల్గించింది. అప్పటికి అప్పుడు తనే ఒక టేబులు తుడిచి, తాటాకు పరిచి మరచెంబులో నీళ్ల క్యారియరు పెట్టాడు. రూల్సుకు నీరువదిలి ఆకలికి క్యారియరుతో లంచం పెట్టాను. అయితే ఆ క్యారియరులో వున్న మంచి రుచికరమైన పులిహోర నన్ను వెక్కిరిస్తూనే వుంది. అయినా ఆకలికదా?

ఈలోపున అల్లుడుగారు కూడా భోంచేసివచ్చారు. జూనియరు గుమాస్తా భోంచేసి కొంచెం విశ్రాంతి తీసుకొని వచ్చాడు. ఆరోజు ప్రయాణ బడలికవల్ల ఇంకేమీ పనిచేయలేక ప్రక్కవూర్లో ఉన్న మా పిన్నత్తగారి ఇంట్లో వదిలిన నా భార్య దగ్గరకు చేరినాను. మా పినమామగారు ఆ ఊర్లో బ్రాంచి పోస్టుమాస్టరు. మాజీకరణం. అయితే మంచి పలుకుబడి మాటకారితనం వ్యవహర్త.

ఆ రాత్రి వారి వాకిట ముంగిటలో మంచాలు వేసి చక్కటి పక్క ఏర్పాటు చేసినారు. అయినా ఇంత పిన్న వయసులో మంచి ఆడిటరు ఉద్యోగం వచ్చిందని, అనవసరమైన అడ్డదార్లు తొక్కకుండానే చల్లగా "జేబులు నిండుతాయని" ఏవేవో కబుర్లు చెబుతున్నా నేను నిద్రలోకి జారుకొన్నాను.

అయితే నాకు పులికి పులిహోర ఖర్చు తేలలేదు.




మళ్ళీ ఆఫీసుకు వచ్చేను. రికార్డు అసిస్టెంటుగాని జూనియరు గుమాస్తా కాని ఏదీ వివరణ ఈయలేదు. అయితే జూనియరు అసిస్టెంటు చెప్పిన ప్రకారం ఆ ఖర్చు చాలాకాలంనుండి వస్తున్నదని, తను ఉద్యోగంలోకి చేరేనాటికి రూ. 500/- చేరుకొందని మిగతా ధరలు పెరగడంతో ఆ ఖర్చు కూడా పెరుగుతూందని చెప్పినాడు. అయితే ఆ ఖర్చు ఎవరు తీసుకొంటారు, దానికి వోచరు/బిల్లు వగైరాలు వున్నాయా? అంటే ఆ పోస్టు ఎవరు ప్రెసిడెంటు అయితే వారు తీసుకొంటారని మాత్రం చెప్పి బహుశా చాలాకాలంగా వున్న వాచ్‌మేన్ మిగతా వివరాలు అడగమన్నాడు.

వాచ్‌మేన్ తనకు ఈ ఖర్చు విషయమై చాలా కాలం గా వున్న ఒక ప్రెసిడెంటుగారు చెప్పారని, ఆయన పదివి దిగిపోయి ఈ ఖర్చు మాత్రం తప్పకుండా వ్రాయించి ఆ డబ్బు చెందవలసినవారికి చెందేటట్టు చూడమని మరీ మరీ హెచ్చరించారు. అందువల్ల ఆ ఖర్చు అలా నెలనెల ప్రవర్ధమానమై ఇప్పటికి సుమారు రూ. **15000** వుంటుం దని అంచనా. అయితే ఈ ఖర్చుకు కొత్తగా ట్రైనింగుకు వచ్చినా ఒక కుర్రకారు బీడీవో బడ్జెటులోంచి తీసివేసినాడు. అయితే ఆ బ్లాకు ప్రెసిడెంటుగారి బావమరిది, కొంతమంది మెంబర్లు, ప్రజలు అలజడి, ధరణాలు, ఆమరణ నిరాహారదీక్షలు. ఫలితంగా కుర్రకారు బీడీవో క్షమాపణమీద జిల్లా ఆఫీసుకు బదిలీ అయినాడు" అని వివరించాడు.

అయితే నా ఆడిట్ జ్ఞానం వోచర్లు కాకుండా, బిల్లు లేకుండా డబ్బు ఏ లాకరులో ఉందో ఇంకా పీకుతూనే వుంది. వాచ్‌మేన్ మాత్రం నా సందేహ నివృత్తికి తాను ప్రెసిండెటుగారి ద్వారా విన్న ఆ ఖర్చు గురించి తేలిందేంటంటే, ఒకసారి ఒక పులిలాంటి ఆడిటరు వచ్చి అకౌంట్లమీదా చెడ వ్రాస్తే, అప్పటి ప్రెసిడెంటుగారు మాత్రం ఒక ఉపాయం ఆలోచించి పెళ్ళీడుకు ఎదిగిన పులి ఆడిటరుగారి అమ్మాయికి సంబంధం కుదిర్చి, ఆ వూర్లోనే ఘనంగా పెళ్లిచేసి ఆ ఖర్చంతా మళ్ళీ తడిసి మోపెడై బ్లాకు ఖర్చులు చేరిపోయింది. మళ్ళీ ఆడిటరు మళ్లీ వివరణ. అయితే ఆ ఆడిటరు ఖర్చు అంతా ఒక సారి వ్రాయవద్దు, దిష్టి తగులుతుందని అన్నాడు. ఆ రోజు మొదలుకొని ఇటువంటి ఖర్చులు ఆ బ్లాకులు పులికి పులిహోరగా జమా అవుతుంటాయి.

నేను తిరిగి హైదరాబాదు వచ్చి నా రిపోర్టు చక్కగా టైపుచేసి మా బాసుకు ఇచ్చినాను. ఆయన నా రిపోర్టులోని కొన్ని భాగాలు చదివి నా వంక ప్రశంసనీయంగా చూడడం నాకెంతో గర్వకారణమైంది. మరునాడు నా టపా పుస్తకంలో నా రిపోర్టుమీద "అనుభవం కాదు పునఃపరిశీలించాలి" అని అయ్యగారు అరుణ కలంతో దర్శనమిచ్చిన రిమార్కు తో నా గుండె గుభేలుమంది.

(లేటు శ్రీ వేణుతురుపల్లి చిదంబరంగార్కి అశ్రునయనాలతో కానుక)